**<u>పత్రికా ప్రకటన</u>** తేది.01-02-2017.

## <u>ది.31.01.2017న నగరంలో పలు చోట్ల 14 మంది ఆకతాయిలను అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు.</u>

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందాలలో కానిస్టేబుల్ స్థాయినుండి ఎస్.ఐ.స్థాయి వరకు ఉంటారు. ఈ బృందాలలో మహిళా పోలీసులతో పాటు పోలీసులు కూడా ఉంటారు. విజయవాడ నగరంలో 50 మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం మరియు నగరంలో సుమారు 64 సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించడం. ఈ ప్రదేశాలలో మహిళా రక్షక్ బృందాలు మహిళలపై ఈవ్‌టీజింగ్ మరియు ఏ ఇతర ఇబ్బంది కరమైన పరిస్థితులకు లోను చేసినా వెంటనే వారిని అదుపులోకి తీసుకోని వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్న విషయం విధితమే.

మహిళా రక్షక్ బృందాలు ఇప్పటి వరకు 26 మందిని అదుపులోనికి తీసుకుని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా ది.31.01.2017న వివిధ ప్రదేశాలలో మహిళలను ఆటపట్టిస్తున్న 14 మంది యువకులను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. వీరిలో ఐదుగురు మైనర్లు కాగా మిగిలిన వారు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు. వీరిలో ఎనిమిది మంది విధ్యార్థులు కాగా మిగిలిన వారు ప్రవేట్ ఉద్యోగాలు చేసుకునేవారు. వీరిలో కొందరు బైకులపై తిరుగుతూ రోడ్లమీద వెళుతున్న మహిళలను అసభ్య పధజాలంతో వారిని ఇబ్బందులకు గురిచేయడం. కొందరు బస్టాప్‌లలో, సినిమాహాల్లలో, రైల్వేస్టేషన్ సమీపంలో నిలబడిన మహిళను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరందరికి వారి తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఆ తరువాత వారిని ఈవ్ టీజింగ్ క్రింద కోర్టుకు పెట్టడం జరుగుతుంది. రెండో సారి పట్టుబడితే వారిపై నిర్భయా యాక్ట్ క్రింద కేసులు కట్టడం జరుగుతుంది. అప్పటికి వారు అలవాట్లు మానక మహిళలను ఇబ్బంది పెడితే వారిపై సస్పెక్ట్ షీట్ లేదా రౌడీషీట్ తెరవడం జరుగుతుంది.

---xx---